క్లుప్తంగా

నేడు ఈర్లదిన్నెలో ఆరోగ్య సురక్ష

సి.బెళగల్: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సి.బెళగల్ పీహెచ్‌సీ డాక్టర్ మిథున్‌రెడ్డి తెలిపారు. ఉచిత వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల, గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన


పోలకల్‌లో మార్పు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

సి.బెళగల్: మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో మార్పు చేసిన పోలింగ్ కేంద్రాన్ని కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి పరిశీలించారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన 141 పోలింగ్ స్టేషన్‌లో వసతులు, సౌకర్యాల దృష్ట్యా సమీపంలోని స్పెషల్ ప్రాథమిక పాఠశాలలోకి మార్పు చేశారు. సోమవారం డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తితో కలిసి ఆర్డీఓ శేషిరెడ్డి గ్రామంలో పర్యటించి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. మార్పు చేసిన పోలింగ్ కేంద్రం వివరాలు, వసతులు, సౌకర్యాలను పరిశీలించారు. వీరి వెంట వీఆర్వోలు రఫి, తిమ్మన్న, సోమేష్ తదితరులు ఉన్నారు.

కేసీ కాల్వకు నీటి విడుదల

గూడూరు: కర్నూలు ప్రజల తాగునీటి అవసరాల కోసం సుంకేసుల రిజర్వాయర్ నుంచి కేసీ కాల్వకు సోమవారం 159 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు డ్యాం అధికారులు తెలిపారు. డ్యాంలో ప్రస్తుతం 0.188 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

కోడుమూరు రూరల్: చౌడేశ్వరిదేవి తిరునాలను పురస్కరించుకుని సోమవారం కోడుమూరు బాలుర హైస్కూల్ మైదానంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను హెచ్‌ఎం తైమూర్ బాషా, ఉపాధ్యాయుడు రషీద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం అలవడుతుందని తెలిపారు. క్రీడాస్ఫూర్తితో ఆడాలని సూచించారు. పీడీ సురేంద్ర నాయుడు మాట్లాడుతూ.. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు మొత్తం 16 జట్లు వచ్చాయని, మొదటి బహుమతిగా రూ.20 వేలు, 2వ బహుమతిగా రూ.10 వేలు, 3వ బహుమతిగా రూ.5 వేలను దాతల సహకారంతో అందజేస్తామని చెప్పారు.

గూడూరు ఎస్‌ఐ బాధ్యతల స్వీకరణ



గూడూరు: గూడూరు ఎస్‌ఐగా ఎన్.హనుమంతయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్‌ఐగా పని చేస్తున్న చిన్న పీరయ్య కర్నూలు తాలుకా స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కర్నూలు విజిలెన్స్‌లో పని చేస్తున్న హనుమంతయ్య గూడూరుకు బదిలీపై వచ్చారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

సి.బెళగల్: తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు స్పందనలో అర్జీలు ఇచ్చారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీఓ శకుంతల, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి స్పందన కార్యక్రమం నిర్వహించారు. క్రిష్ణదొడ్డి, బురాన్‌దొడ్డి, మారందొడ్డి గ్రామాలకు చెందిన ప్రజలు తాగునీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. అలాగే ఆయా గ్రామాలకు చెందిన రైతులు భూ రీసర్వేలో భాగంగా ఏర్పడిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈఓఆర్డీ సందీప్, హౌసింగ్ ఏఈ సుమంత్, వీఆర్వోలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి పాల్గొన్నారు.

వెలగమాను డ్యాం పనులు పూర్తి చేయండి

గడివేముల: అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కేసీ కెనాల్‌కు సాగునీరు అందించేందుకు నిర్మించనున్న వెలగమాను డ్యాం కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి కోరారు. సోమవారం పెసరవాయి, కరిమద్దెల, గడివేముల రైతులతో కలిసి కేసీ కెనాల్‌ను పరిశీలించారు. వెలగమాను డ్యాం పూర్తయితే 15 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని తెలిపారు. అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులను చేపట్టి వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సునీల్ రెడ్డి, దామోదర రెడ్డి, సంజీవరెడ్డి, క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

చేయూత డబ్బుతో కిరాణ దుకాణం



నా పేరు షేకూన్. మాది గడివేముల గ్రామం. గతంలో ఏ పనీలేక ఇబ్బందులు పడేవాళ్లం. వైఎస్సార్ చేయూత కింద అందిన సొమ్ముతో గ్రామంలో సొంతంగా కిరాణాషాపు పెట్టుకున్నాం. నెలకు రూ.6 వేలు ఆదాయం వస్తోంది. కుటుంబానికి ఆర్థిక భరోసా లభించింది. ప్రభుత్వం మా బతుకుల్లో వెలుగులు నింపింది.

షేకూన్ బీ, గడివేముల

ఆర్థిక కష్టాలు తీరాయి



నా పేరు గోరుకంటి వెంకటసుబ్బమ్మ. గడివేముల గ్రామం. మాకు ఎకరా పొలం ఉంది. వ్యవసాయ పనులపై ఆధారపడి జీవించేవాళ్లం. అయితే వచ్చే ఆదాయం కుటుంబ అవసరాలకు సరిపోయేది కాదు. వైఎస్సార్ చేయూత కింద మూడు విడతల్లో అందిన రూ.56,250తో గ్రామంలో కిరాణా షాపు పెట్టుకున్నాం. ఓ వైపు వ్యవసాయానికి పెట్టుబడి సాయం అందుతోంది. మరోవైపు కిరాణా దుకాణంతో నెలకు రూ.8 వేల నుంచి రూ.10వేల వరకు ఆదాయం వస్తోంది. ఆర్థిక కష్టాలు తీరాయి. సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం.

–గోరుకంటి వెంకటసుబ్బమ్మ

‘చేయూత’నిచ్చింది

- ఏటా రూ.18,750 ఆర్థిక ప్రయోజనం
- 45 నుంచి 60 ఏళ్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు లబ్ధి
- మండలంలో 2644 మంది అర్హులు
- త్వరలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న ప్రభుత్వం
- నాలుగు విడతల్లో రూ.75,000

మహిళల ఆర్థికాభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన అతివలు స్వశక్తితో ఎదగడానికి చేయూతనిస్తోంది. చేయూత, ఆసరా వంటి పథకాలను సద్వినియోగం చేసుకుని కొందరు స్వయం ఉపాధి పొందుతున్నారు. కిరాణ దుకాణం, టైలరింగ్, చీరల వ్యాపారం చేస్తూ కుటుంబానికి తోడుగా నిలుస్తున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు.



గడివేముల: బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలకు వైఎస్సార్ చేయూతతో ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోంది. ఏడాదికి రూ.18,750 చొప్పున మూడేళ్ల కాలంలో లబ్ధిదారుకు రూ.56,250 అందజేసింది. తాజాగా నాలుగో ఏడాది సాయాన్ని అందిస్తోంది. గడివేముల మండలంలో 2644 మంది లబ్ధిదారులకు రూ.4.95 కోట్లు సాయం అందనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజికవర్గాలకు చెందిన 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు పేదింటి మహిళలకు ఏడాదికి రూ.18,750 చొప్పున నాలుగేళ్లలో రూ.75వేలు ఆర్థిక సాయాన్ని నేరుగా వారికి చెల్లిస్తామని ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలుచేస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు గట్టిపునాది వేశారు. ప్రభుత్వం ఇచ్చిన నగదుతో చాలా మంది మహిళలు చిరువ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారు. పనుల కోసం ఎదురుచూడకుండా స్వశక్తితో రాణిస్తున్నారు.

మండలంలో కులాల వారీగా:

కులం	లబ్ధిదారులు
ఎస్సీ	596
ఎస్టీ	58
బీసీ (ఏ)	875
బీసీ (బీ)	450
బీసీ (సీ)	247
బీసీ (డీ)	355
మైనారిటీలు	59

జగనన్న ప్రభుత్వం అండగా నిలిచింది



గతంలో వ్యవసాయ కూలి పనుల చేసేవాళ్లం. వచ్చిన అరకొర డబ్బుతో కుటుంబాన్ని నెట్టుకొచ్చేందుకు ఇబ్బందులు పడేవారం. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక వైఎస్సార్ చేయూత పథకం కింద మూడు విడతల్లో రూ.56,250 అందింది. ఆ సొమ్ముతో మా గ్రామంలో చీరల దుకాణం పెట్టుకున్నాం. నెలకు రూ.10 వేలు ఆదాయం వస్తోంది. కుటుంబంతో కలిసి ఆనందంగా జీవిస్తున్నాం.

–పద్మావతమ్మ, మంచాలకట్ట

చిల్లర దుకాణం పెట్టుకున్నాను

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన వైస్సార్ చేయూత రూ.18,750తో పాటు బ్యాంకు రుణం రూ.56,250ను ప్రభుత్వం మంజూరు చేసింది. సొంత ఊరిలోనే కిరాణ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాను. ప్రతి రోజు దుకాణం నుంచి వచ్చే ఆదాయంతో మా కుటుంబం జీవనం సాగిస్తోంది. కుటుంబంలో అందరం ఆనందంగా ఉన్నాం.

– లోన్ పత్రాన్ని అందుకుంటున్న చాంద్‌బీ

అర్హులందరికీ లబ్ధి



ఈ ఏడాది లబ్ధిదారుల సంఖ్య పెరిగింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారందరికీ చేయూత పథకాన్ని వర్తింపజేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారుల ఖాతాలకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నగదును జమచేయనున్నారు. గడివేముల మండలంలో 2644 మంది లబ్ధిదారులకు వైఎస్సార్ చేయూత కింద రూ.18,750 ఆర్థిక సాయం అందనుంది.

–హజరత్, ఏపీఎం, గడివేముల

శాంతిరాంలో వర్క్‌షాప్

పాణ్యం: మండలంలోని శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో లాంగ్వేజ్‌పై సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ.. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌పై నైపుణ్యం సాధించాలని సూచించారు. కాలానుగుణంగా ప్రతి రంగంలో సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలన్నారు. లాంగ్వేజ్‌తో పాటు బాడీ లాంగ్వేజ్ ముఖ్యమన్నారు.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

గూడూరు: స్పందనలో ప్రజల నుంచి వచ్చే అర్జీలకు ఎప్పటికప్పుడు విచారించి పరిష్కరించాలని తహసీల్దార్ ఉదయ్ సంతోష్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ కుమారి జయశ్రీ, పీఆర్ ఏఈ గోపాల్‌రావ్, వైకేపీ ఏపీఎం చక్రధర్, ఎంఈఓ సునీలమ్మ తదితరులు ప్రజల విజ్ఞప్తులను స్వీకరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చే వినతులను త్వరితగతిన పరిష్కరించాలని.. ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో గంగాభవాని విగ్రహ ప్రతిష్టాపన


గంగాభవాని విగ్రహ ప్రతిష్టకు హాజరైన ఎస్వీ దంపతులు

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు ప్రజలపై గంగా భవాని చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం కర్నూలు నగర శివారులోని శ్రీగంగా భవాని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎస్వీ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేదపండితులు వారితో ప్రత్యేక పూజలు చేయించి విగ్రహ ప్రతిష్ట చేయించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవాలయ నిర్మాణ దాత గువ్వల గంగాధర్‌ను ఎస్వీ దంపతులు అభినందించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

- వైఎస్సార్‌సీపీ కోడుమూరు సమన్వయకర్త, కుడా చైర్మన్
- 38వ వార్డులో రూ.20 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన


శంకుస్థాపనలో కోడుమూరు ఇన్‌చార్జ్ సతీష్, కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

కర్నూలు సిటీ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందని కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా.ఆదిమూలపు సతీష్, కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డిలు అన్నారు. కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని 38వ వార్డులో రూ.20 లక్షలతో డ్రైనేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందుకు సంబంధించిన పనులకు సోమవారం వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. వార్డు పరిధిలోని అన్ని కాలనీల్లో మురుగు కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో ఐదేళ్లు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం ఏ రోజు ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఒక వైపు సంక్షేమం...మరో వైపు అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆయనను సీఎంగా చేసుకుంటే పేదలకు మరింత మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 40వ వార్డు కార్పొరేటర్ విక్రమ్ సింహారెడ్డి, గూడూరు, కర్నూలు జెడ్పీటీసీలు మౌలాలి, ప్రసన్న కుమార్, సింగిల్ విండో చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, 38వ వార్డు వైఎస్ఆర్‌సీపీ నాయకులు శేషన్న, సచివాలయ కన్వీనర్ జగన్, షాజహాన్, బి.రాము, యూత్ వింగ్ కార్యదర్శి గిరి ప్రసాద్, వెంకాయపల్లె ఎల్లమ్మ ఆలయ బోర్డు సభ్యులు మధు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేద్దాం


పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కోడుమూరు రూరల్: మండలంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీఓ దివ్య అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పల్స్‌పోలియో కార్యక్రమంపై ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 3న నిర్వహించే పోలియో కార్యక్రమాన్ని కలిసికట్టుగా జయప్రదం చేయాలని కోరారు. లద్దగిరి పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీమంత్ మాదన్న, భాస్కర్‌రావు మాట్లాడుతూ.. మండలంలో 5 సంవత్సరాల్లోపు పిల్లలు 5,010 మంది ఉన్నారని, వీరందరికీ పోలియో చుక్కలు వేసేందుకు 32 బూత్‌లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఈఓ అజయ్‌భాస్కర్, సీహెచ్‌ఓ శాంత, ఎంఈఓ శరభయ్య, ఎంపీహెచ్‌ఓ నరసప్ప, హెల్త్ సూపర్‌వైజర్లు కమాల్‌సాహెబ్, శారదాదేవి, ఉమాబాయి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

అడవుల రక్షణ అందరి బాధ్యత

పాణ్యం: అడవులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీశాఖ క్షేత్రసహాయ అధికారి సుబ్బరాయుడు అన్నారు. సోమవారం పాణ్యం చెంచుకాలనీ, సుగాలిమెట్ట గ్రామాల్లో గిరిజనులకు అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవుల వల్ల మానవాళి కలిగే ప్రయోజనాలను వివరించారు. వేసవి నేపథ్యంలో అడవులకు నిప్పు అంటుకోకుండా చూసుకోవాలని సూచించారు. అడవులు, సరిహద్దు ప్రాంతాల్లో నిప్పు అంటించవద్దని.. దాని వల్ల అడవులతో పాటు వన్యప్రాణుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. అడవుల సంరక్షణకు సహకరించాలని కోరారు. కళాజాత బృందం సభ్యులు తమ పాటలతో అవగాహన కల్పించారు. సర్పంచ్ మేకల పల్లవి, డీఆర్‌ఓ చంద్రహాస్, జమాల్‌వలి, అబ్దుల్‌కలాం పాల్గొన్నారు.


వైభవంగా చౌడేశ్వరీదేవి తిరుగు రథోత్సవం


రథాన్ని లాగుతున్న భక్తులు

కోడుమూరు రూరల్: కోడుమూరులో శ్రీచౌడేశ్వరీదేవి తిరునాలలో భాగంగా సోమవారం సాయంత్రం అమ్మవారి తిరుగు రథోత్సవ వైభవంగా జరిగింది. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అర్చకులు మేళతాళాల మధ్య తీసుకొచ్చి రథంపై ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తిరుగు రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కోడుమూరు ఎస్‌ఐ బాలనరసింహులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్
- వైఎస్సార్ ఆసరా మెగా చెక్కు అందజేత


పెంచికలపాడులో డ్వాక్రా మహిళలకు చెక్కును అందిస్తున్న కోట్ల హర్ష, ఆదిమూలపు సతీష్

గూడూరు రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సతీష్ అన్నారు. సోమవారం పెంచికలపాడులో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామానికి వచ్చిన కోట్ల హర్ష, ఆదిమూలపు సతీష్‌లకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలను ఉద్దేశించి సతీష్ మాట్లాడుతూ.. గత చంద్రబాబు పాలనలో పేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే పథకాలను కూడా జన్మభూమి కమిటీలకు అప్పగించడంతో లంచాల పేరుతో పేదలను దోచుకున్నారని విమర్శించారు. డ్వాక్రా సంఘాలు, రైతు రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక మోసం చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన 99 శాతం హామీలు నెరవేర్చారని తెలిపారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలతో ఆర్థిక తోడ్పాటును అందించారన్నారు. రానున్న రోజుల్లో పేదలకు మరింత సేవ చేసేందుకు, పథకాలను అందించేందుకు మరోసారి సీఎంగా జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ పాలనలో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. చంద్రబాబు మాయ మాటలు, హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. చంద్రబాబు వస్తే పథకాల కోసం జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రజల క్షేమాన్ని కాంక్షించే జగనన్న ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. అనంతరం డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కును అందించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉత్తమ పనితీరు కనబరిచిన 10 మంది డ్వాక్రా మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ లతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మౌలాలి, ఎంపీపీ సునీత, వైస్ ఎంపీపీ సువార్తమ్మ, సుంకులమ్మ గుడి చైర్మన్ ఉమామహేశ్వరమ్మ, ఏపీఎం చక్రధర్, ఎల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుంకిరెడ్డి, శేఖర్‌రెడ్డి, సుంకన్న, డిష్ వెంకటేష్, చికెన్ మౌలాలి, మల్లికార్జున, మధు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన డ్వాక్రా మహిళలు

సుంకులమ్మ ఆలయానికి బారికేడ్లు వితరణ


బారికేడ్లు అందిస్తున్న కోరమండల్ అధికారులు

గూడూరు రూరల్: మండలంలోని కె.నాగలాపురం గ్రామ దేవత సుంకులా పరమేశ్వరీదేవి ఆలయానికి సోమవారం కోరమండల్ గ్రోమోర్ ఇంటర్నేషనల్ కంపెనీ అధికారులు 8 బారికేట్లను వితరణ చేశారు. కంపెనీ జోనల్ మేనేజర్ గోవిందరావు, ఆగ్రో మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ శ్రీధర్ వాటిని ఆలయ కమిటీ చైర్మన్ ఉమామహేశ్వరమ్మకు అందజేశారు. ఎస్‌ఐ శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు


కిచెన్‌షెడ్, డైనింగ్ హాల్‌ను ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి

కోడుమూరు రూరల్: చదువుతోనే విద్యార్థులకు చక్కటి భవిష్యత్తు ఉంటుందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత అమడగుంట్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అమడగుంట్ల హైస్కూల్‌లో దాతల సహకారంతో రూ.1.72 లక్షలతో నిర్మించిన కిచెన్ షెడ్, విద్యార్థుల డైనింగ్ హాల్‌ను హెచ్‌ఎం అనంతయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్న ఉద్దేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. విద్యార్థులు పరీక్షలను బాగా రాసి, ఊరికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ట్యాంక్ నిర్మాణ పనుల పరిశీలన

పాణ్యం: మండల కేంద్రంలోని బీసీకాలనీలో చేపట్టిన ట్యాంకు నిర్మాణ పనులను ఎంపీడీఓ దస్తగిరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుశేఖర్, డీటీ మల్లిఖార్జునరెడ్డి, ఈఓఆర్డీ సులోచన, ఈఓ బాలాంజనేయులు సోమవారం పరిశీలించారు. పంచాయతీకి సంబంధించిన ట్యాంక్‌ను ఇటీవల కొందరు తొలగించారు. దీనిపై గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో యథావిధిగా నిర్మిస్తామని ఒప్పుకున్నారు. దీంతో అధికారులు నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు.

గ్రామాల్లోని సమస్యలపై ప్రత్యేక దృష్టి


అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ మల్లీశ్వరి

ఓర్వకల్లు: గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ మల్లీశ్వరి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. 2024–2025 వార్షిక కాలానికి సంబంధించి గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ప్రధానంగా ప్రజలకు అవసరమైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. తిప్పాయపల్లె, శకునాల, కన్నమడకల, ఓర్వకల్లు, కేతవరం తదితర గ్రామాల్లో నీటి సమస్య ఉన్నట్లు తెలిసిందన్నారు. ఆయా గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎంపీపీ తిప్పన్న, వైస్ ఎంపీపీ పద్మనాభరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఫాతిమాబీ, పుల్లయ్య, కుసుమలత, సరోజమ్మ పాల్గొన్నారు.